మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
శనివారం | 08 | ఆగస్టు | 2026 | పేజీలు : 10

# పారిశ్రామికాభివృద్ధికి..పెట్టుబడులకు అనకూల వాతావరణం

## పెండింగ్ అనుమతులు, పారిశ్రామిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతమివ్వడంతో పాటు పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. పరిశ్రమలకు సంబంధించి ఆన్‌లైన్ పోర్టల్, పీజీఆర్ఎస్, ప్రత్యక్ష వినతుల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించి, దరఖాస్తుదారులకు


2వ పేజీలో

స్పష్టమైన సమాచారం అందించాలని ఆదేశించారు. గత డీఐఈపీసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై కార్యాచరణ నివేదికలను సమీక్షించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, భూ లభ్యత, కనెక్టివిటీ, నీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాల కల్పనలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమలకు అవసరమైన అనుమతులు,


## శశి కళాశాల హాస్టల్ లో

# డయేరియా కలకలం..!!

- 50 మంది విద్యార్థులకు అస్వస్థత
- ఆహార కల్తీ వల్లే ఇది జరిగిందని వైనం
- ఆసుపత్రికి తరలింపు
- రంగంలోకి దిగిన ఫుడ్ సేఫ్టీ
- ఆందోళనలో తల్లిదండ్రులు
- కళాశాలకు సెలవులు

**ఆనందపురం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం బోయపాలెంలోని శశి కళాశాల హాస్టల్‌లో ఫుడ్ పాయిజనింగ్ అయినట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం.భోజనం చేసిన అనంతరం పలువురు విద్యార్థులు అస్వస్థతకు



గురికావడంతో కలకలం నెలకొంది. వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పితో బాధపడిన విద్యార్థులను వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. ఘటన విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు.


2వ పేజీలో

## చేనేత కళాకారులకు జిల్లా కలెక్టర్ ఆత్మీయ సత్కారం

**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాకు చెందిన చేనేత కళాకారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శుక్రవారం ఆత్మీయంగా సత్కరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా





మనం దినపత్రిక ఎఫెక్ట్

## అభాగ్య ఆదివాసి కుటుంబానికి అండగా ఐటీడీఏ పీవో

- వారం రోజుల్లో 'తల్లికి వందనం' అందేలా చర్యలు
- అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పునరుద్ధరిస్తామని అధికారుల హామీ

**పోలవరం జిల్లా (చింతూరు , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** వీరాపురం గ్రామానికి చెందిన పీసం లక్ష్మి--నాగయ్య దంపతుల కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రెండేళ్లుగా దూరమైన అంశంపై మనం న్యూస్లో


2వ పేజీలో

# పారిశ్రామికాభివృద్ధికి..
# పెట్టుబడులకు అనుకూల వాతావరణం

**ఒకటి తరువాయి** క్లియరెన్సుల మంజూరులో జాప్యాలకు తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పర్యవేక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. వ్యాపార అనుకూల వాతావరణం కల్పించడంలో జిల్లా ముందంజలో నిలవాలని నిర్దేశించారు. ఎంఎస్ఎంఈలకు పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద అందించే ప్రోత్సాహకాల మంజూరుపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, అర్హులైన యూనిట్లకు పెట్టుబడి సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్ తదితర ప్రోత్సాహకాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ యోజన పథకాల అమలు ద్వారా అర్హులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువత, సంప్రదాయ వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు పెరిగేలా శాఖలు కృషి చేయాలని పేర్కొన్నారు.జిల్లాలో కుదిరిన ఎంఓయూలు, వాటి పురోగతి, పారిశ్రామిక పార్కుల అభివృద్ధి, ఎగుమతుల ప్రోత్సాహానికి చేపడుతున్న చర్యలపై కూడా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాను ఎగుమతుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. "డిస్ట్రిక్ట్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్" కార్యక్రమం ద్వారా స్థానిక ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవసరమైన అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడిదారుల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పన, ఎగుమతుల వృద్ధికి కృషి చేయాలని సూచించారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆదిశేషు, ఏపీఐఐసీ అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు, వివిధ శాఖల అధికారులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల కాలుష్యంపై
## అధికారుల నిర్లక్ష్యం : రాజానగరం ప్రజల ఆగ్రహం



**పాయకరావుపేట , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** మండలంలోని రాజానగరం గ్రామం సమీపంలో ఉన్న ఇటుక బట్టీల వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదని వారు తెలిపారు. గత 15 రోజులుగా విఆర్ఓ చొరవతో ఇరువర్గాల మధ్య చర్చలు జరిపి సమస్యను పరిష్కరించేందుకు తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు.

అధికారులు తమ సమస్యను కనీసం పట్టించుకోవడం లేదని బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఉదాసీన వైఖరి వల్ల గ్రామంలోని పిల్లలు, వయోవృద్ధులు ఆరోగ్య సమస్యలతో అల్లాడుతున్నారని పేర్కొంటూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు గ్రామస్థులు ఆందోళన బాట పట్టారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఇటుక బట్టీ కాలుష్యంపై తగిన చర్యలు తీసుకోవాలని రాజానగరం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గరికిన శ్రీను (రాజానగరం హై స్కూల్ చైర్మన్), పిరాది శ్రీను, చొక్కా ప్రకాష్, బొందు కొండయ్య, వంకా దేవుడు, పారా జగన్నాథం, తాడి సూరిబాబు పాల్గొన్నారు.

# శశి కళాశాల హాస్టల్ లో డయేరియా కలకలం..!!

**ఒకటి తరువాయి** సమాచారం అందుకున్న ఆహార భద్రత శాఖ అధికారులు హాస్టల్ వంటశాలను పరిశీలించి, వడ్డించిన ఆహార నమూనాలను సేకరించారు. ప్రయోగశాల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో కళాశాలల్లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రశ్నలు తలెత్తాయి. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో యాజమాన్యం మరింత బాధ్యతగా వ్యవహరించాలని తల్లిదండ్రులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కళాశాల ఉపాధ్యక్షుడు నరేంద్ర మాట్లాడుతూ, విద్యార్థులందరూ క్షేమంగా ఉన్నారని, ముందుజాగ్రత్త చర్యగా కళాశాలకు తాత్కాలికంగా సెలవులు ప్రకటించి విద్యార్థులను ఇళ్లకు పంపించినట్లు తెలిపారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అధికారులు విచారణ బోయపాలెం శశి కాలేజ్ మరియు హాస్టల ను స్థానిక రెవెన్యూ అధికారులు శుక్రవారం సందర్శించి విచారణ చేపట్టారు. కళాశాలలో 1100 మంది విద్యార్థులలో సుమారుగా 50 మంది విద్యార్థులకు విరోచనాలు అనగా డయేరియా తో ఈనెల మూడో తేదీ నుండి స్ప్రెడ్ అవ్వగా విద్యార్థులను సెలవు ఇచ్చి తమ గ్రామాలకు శశి కాలేజ్ యజమాన్యం పంపించేశారు.ఆ కాలేజీకి సంబంధించిన ముగ్గురు వర్కర్లు మాత్రమే అస్వస్థతకు గురికాగా విశాఖపట్నం అపోలో హాస్పిటల్ నందు జాయిన్ చేసి ఉన్నామని కాలేజీ యాజమాన్యం వారు ద్వారా తెలియ వచ్చినదని స్థానిక రెవిన్యూ సిబ్బంది తహసిల్దార్ రిపోర్టు సమర్పించడం జరిగింది.

## చేనేత కళాకారులకు జిల్లా కలెక్టర్ ఆత్మీయ సత్కారం

**ఒకటి తరువాయి** 1905లో విదేశీ వస్త్రాలను బహిష్కరిస్తూ స్వదేశీ వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ, 2015 నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు సీనియర్ చేనేత కళాకారులను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. చేనేత, జౌళి శాఖ అధికారులతో కలిసి కళాకారులు కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకోగా, ఆయన వారికి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందని, సంప్రదాయ కళలను పరిరక్షించడంలో చేనేత కార్మికుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. అనంతరం కళాకారులకు దుశ్శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకురాలు వి. పద్మ, జిల్లా అభివృద్ధి అధికారి కె. ముఖర్జీ, ఇతర అధికారులు, చేనేత కళాకారులు పాల్గొన్నారు.

## అభాగ్య ఆదివాసి కుటుంబానికి అండగా ఐటీడీఏ పీవో

**ఒకటి తరువాయి** ప్రచురితమైన కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్పందించి, కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని భరోసా ఇచ్చారు. హౌస్ హోల్డింగ్ మ్యాప్‌లో నమోదైన లోపాన్ని పరిశీలించి, సంబంధంలేని వ్యక్తి పేరు కారణంగా ఏర్పడిన సమస్యను పరిష్కరించి, వారం రోజుల్లో "తల్లికి వందనం" పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, అర్హత ఉన్నప్పటికీ నిలిచిపోయిన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, ఇకపై కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంఈఓతో పాటు ఇతర శాఖల అధికారులు కూడా బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రావాల్సిన ప్రతి సంక్షేమ పథకం అందేలా చర్యలు తీసుకుంటామని అభయమిచ్చారు. సంబంధిత రికార్డులను సరిచేసి, అర్హతకు అనుగుణంగా అన్ని పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. సామాన్య ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన మనం న్యూస్ కథనంపై అధికారులు వెంటనే స్పందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో ఇబ్బందులు పడుతున్న ఇతర పేద కుటుంబాలకు కూడా ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

# ఐఎన్ఎస్ మాల్వాన్‌కు ప్రత్యేక నౌకా గ్రేడ్ స్టీల్‌ను సరఫరా చేసిన ఏఎం/ఎన్ ఎస్ స్టీల్



**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** భారత నావికాదళం యొక్క తాజా దేశీయంగా నిర్మించిన యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్‌క్రాఫ్ట్ (ఏఎస్డబ్ల్యూఎస్2) కమీషన్‌లో, భారత నావికాదళం యొక్క తాజా ఐఎన్ఎస్ మాల్వాన్‌ను నిర్మించడానికి అవసరమైన 100 శాతం ప్రత్యేక ఉక్కును ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎం/ఎన్ ఎస్ స్టీల్ ఇండియా) సరఫరా చేసింది. కర్ణాటక. గుజరాత్‌లోని హాజీరాలోని ఏఎం/ఎన్ఎస్ ఇండియా యొక్క ఇంటిగ్రేటెడ్ స్టీల్‌మేకింగ్ ఫెసిలిటీలో తయారు చేయబడింది, ఈ నౌకలో ఉపయోగించిన ప్రత్యేక ఉక్కు దేశం యొక్క పెరుగుతున్న రక్షణ తయారీ పర్యావరణ వ్యవస్థ మరియు సముద్ర భద్రతకు మద్దతు ఇవ్వడంలో అధునాతన భారతీయ ఉక్కు తయారీ పాత్రను హైలైట్ చేస్తుంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన జాతీయ కార్యక్రమాల కోసం కీలకమైన మెటీరియల్‌లను సరఫరా చేయడం ద్వారా భారతదేశ స్వావలంబన ప్రయాణంలో ఏఎం/ఎన్ ఎస్ భారతదేశ సహకారాన్ని ఈ మైలురాయి మరింత బలపరుస్తుందని ఏఎం/ఎన్ ఎస్ ఇండియా మార్కెటింగ్ విభాగ రంజన్ ధర్ అన్నారు. భారతదేశంలో అధునాతన తయారీ దేశం యొక్క రక్షణ సంసిద్ధతకు ఎంతగానో మద్దతిస్తోందో ఐఎన్ఎస్ మాల్వాన్ నిరూపిస్తోంది. ప్రత్యేకమైన నౌకా గ్రేడ్ స్టీల్‌ను ఉత్పత్తి చేయడానికి కఠినమైన నాణ్యతా ప్రమాణాలు అవసరం. మేము భారతదేశానికి దగ్గరగా ఉన్న మెటలర్జికల్ నైపుణ్యం మరియు మా భారతదేశానికి దగ్గరగా ఉన్న మెటలర్జికల్ నైపుణ్యం. దేశీయ రక్షణ తయారీని బలోపేతం చేయాలనే భారతదేశ ఆశయానికి మద్దతు ఇస్తూనే భారత నావికాదళ నౌకల తదుపరి తరం కోసం ఉక్కు దోహదపడుతోంది అని చెప్పారు

## శ్రీరాంపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం పీఎండీఎస్ పై శాస్త్రవేత్తల అవగాహన



**గొలుగొండ , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశానుసారం వ్యవసాయ శాఖ, KVK కొండెంపూడి, ఆత్మ విశాఖపట్నం, కింజరాపు ఎర్రంనాయుడు వ్యవసాయ కళాశాల, ఎచ్చెర్ల సంయుక్తంగా రైతన్న మీకోసం కార్యక్రమం గొలుగొండ మండలం లో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగం గా గొలుగొండ, శ్రీరాంపురం, పాత మల్లంపేట తదితర ప్రాంతాలలో వరి ఆకుమడులు, పందిరి పంటలు సందర్శించారు. ఖఎఖ కొండెంపూడి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డా రాజకుమార్ మాట్లాడుతూ రైతులకు జుశ్రీ చీఱఅశీ పరిస్థితి గురించి వివరించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన వరి పంట నాట్లు వేసే స్థితి కనపడట్లేదని తెలిపారు. ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలైన జొన్నలు సజ్జలు రాగులు మొదలగు పంటలకు మారాలని సూచించారు. ఒకవేళ వరి వేసే పరిస్థితి ఉంటే తేలిక రకాలు ఎద జల్లే పద్ధతిలో వేసుకోవాలని తెలియజేశారు. వరి ఆకుమడులో పెట్టను తట్టుకోవడానికి Formula -4 గాని 19-19-19 కానీ 13- 0-45 కానీ లీటరు నేటికీ ఐదు నుంచి పది గ్రాములు పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఒకవేళ రసం పీల్చుపురుగులు ఏమైనా ఉంటే స్ప్రే చేయాలని తెలియజేశారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ సత్తిబాబు వివరిస్తూ ఉద్యాన పంటలకు తగు మోతాదులో నీరు అందించడం అనివార్యమని తెలియజేశారు. ఉద్యాన పంటలకు డ్రిప్ పద్ధతిలో నీటిని అందించడం మొక్కలు వేరు భాగంలో మల్చింగ్ చేయడం మంచిదని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి కే సుధారాణి మాట్లాడుతూ రైతులు పదను చూసుకొని విత్తనాలు విత్తుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె కొండెంపూడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజకుమార్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ సత్తిబాబు వ్యవసాయ యాంత్రీకరణ శాస్త్రవేత్త బాబు మండల వ్యవసాయ అధికారి కే సుధారాణి ఆత్మ భేటీ లక్ష్మి కిషోర్ గొలుగొండ రైతు సేవ కేంద్రం అధికారి శివగంగాధర్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## వీఎంఆర్‌డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ప్రఫుల్ జైన్

**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( వీఎంఆర్‌డిఏ ) మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి ప్రఫుల్ జైన్ (2020 బ్యాచ్) నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ( ఆర్ టి జి ఎస్ ) సీఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రఫుల్ జైన్‌ను వి ఎం ఆర్ డి ఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో వి.ఎం.ఆర్.డి.ఏ పరిధిలో పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, ప్రణాళికా కార్యక్రమాలు తదితర అంశాల్లో ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. కాగా, ఇప్పటివరకు వి ఎమ్ ఆర్ డి ఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా పనిచేసిన ఎస్. తేజ్ భరత్‌ను ఆ బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించింది. తదుపరి పోస్టింగ్ కోసం లిజనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ( జి ఏ డి )లికు రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. వీఎంఆర్‌డిఏ లో కొత్త కమిషనర్ నియామకంతో విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలపై అధికార వర్గాల్లో ఆసక్తి నెలకొంది.లిలి

# కేజీహెచ్‌లో ఘనంగా ముగిసిన ప్రపంచ తల్లిపాల వారోత్సవం

**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** ఆంధ్ర మెడికల్ కళాశాల, కింగ్ జార్జి ఆసుపత్రి (కేజీహెచ్) శిశువైద్య విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ ఏడాది ప్రపంచ తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహించారు.వారోత్సవం సందర్భంగా శిశువైద్య విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, పీజీ, యూజీ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, ఎన్ఆర్‌సీ, డీఈఐసీ, స్కూల్ హెల్త్ విభాగాల సిబ్బంది చురుకుగా పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి తల్లి ప్రసవం జరిగిన మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వడం, అనంతరం రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం పరిపూరక ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలపై తల్లులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఈ వారోత్సవంలో భాగంగా యూజీ విద్యార్థులచే తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే స్కిట్లు, పోస్టర్ ప్రదర్శనలు, ఉపన్యాస పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి, ప్రొఫెసర్ ఊ హెచ్‌వోడీ, శిశు వైద్య విభాగం, ఆకాశవాణి మరియు టెలివిజన్ మాధ్యమాలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రజలకు విస్తృతంగా వివరించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన



ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి మాట్లాడుతూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన ప్రపంచ తల్లిపాల వారోత్సవం, ప్రపంచ ఓఆర్ఎస్ వారోత్సవం వంటి ప్రజారోగ్య కార్యక్రమాలను ప్రతి సంవత్సరం అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపొందిస్తున్న శిశువైద్య విభాగాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి , శిశువైద్య విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి తో కలిసి వారోత్సవంలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, అధ్యాపకులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో శిశువైద్య విభాగ ప్రొఫెసర్ డాక్టర్ రత్నకుమారి ,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యవాణి , అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.వారోత్సవ కార్యక్రమాలను అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. గిరిధర్ సమర్థవంతంగా సమన్వయం చేయగా, ముగింపు కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తాటం నాయుడు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల్లో తల్లిపాలపై శాస్త్రీయ అవగాహన పెంపొందించడం, ప్రతి శిశువుకు జీవితంలో ఉత్తమమైన ప్రారంభాన్ని అందించడం లక్ష్యంగా నిర్వహించిన ఈ వారోత్సవం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

# గిరిజన ప్రాంత ప్రజలకు అన్యాయం జరగనివ్వం.. ప్రత్యామ్నాయ జీవో లేదా చట్టం తీసుకువస్తాం : రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**అనంతగిరి , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** మండలంలో అనంతగిరి పెద్దూరు,ఎగువసోభ పంచాయతీ కొత్తవలస,హెక్టాగూడ గ్రామాల్లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర ఎగువ శోభ గ్రామాకమిటి అధ్యక్షులు మట్టం శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన “ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు, మహిళలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రజల హక్కులు, ఉద్యోగ అవకాశాల పరిరక్షణలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాల పాత్ర కీలకమని అన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జీవో 275 అమలు చేసి గిరిజన ప్రాంతాల్లో స్థానిక గిరిజన యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జీవో నెం.3ను తీసుకొచ్చి గిరిజనులకు ఉద్యోగ రక్షణను మరింత బలోపేతం చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే జీవో నెం.3 రద్దయినా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయకుండా గిరిజన ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గిరిజన ప్రజలకు ఎలాంటి అన్యాయం జరగకుండా జీవో నెం. 3కు ప్రత్యామ్నాయంగా కొత్త జీవో లేదా చట్టాన్ని తీసుకురావడానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన సంఘాలు, మేధావులు, నిపుణులతో వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ, అధికారుల సూచనలు, సలహాలు తీసుకుని సమగ్ర విధానాన్ని రూపొందిస్తున్నామని తెలిపారు. గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన



లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి అర్హ కుటుంబానికి సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకే “ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బుజ్జి బాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అప్పారావు, జనసేన మండల అధ్యక్షుడు మురళి, మండల తెలుగు యువత అధ్యక్షుడు శ్యామ్, టీడీపీ సీనియర్ నాయకులు బిడ్డ దేముడు సుందర్ రావు , జంపరంగి దేముడు, నూకరాజు, సుందర్రావు, బిడ్డ లక్ష్మణరావు, హరి, బాకా నగేష్, రంజిత్, మహిళా నాయకులు నిర్మల, రోజా, జనసేన వీర మహిళా రత్నప్రియతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2.55 కోట్ల భవనానికి బూడిద ఇటుకలా..?

**- గిరిజన బాలికల ప్రాణాలతో చెలగాటమా..?**
**- సమగ్ర శిక్ష అభియాన్ నిధులు నాసిరకం నిర్మాణాలకు బలవుతున్నాయా..?**
**- కేజీబీవీ భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు గాలికొదిలేశారా..?**
**- ఐటిడిఏ కార్యాలయం పక్కనే జరుగుతున్నా పట్టించుకోని అధికారులు..!**
**- ఇంజినీర్ల పర్యవేక్షణ లేకుండానే నిర్మాణం సాగుతోందని కూలీల వ్యాఖ్యలు..!**



**పోలవరం జిల్లా (చింతూరు , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** చింతూరు గ్రామాన్ని విలీన మండలాలకు ప్రధాన నగరంగా తీర్చిదిద్ది ఈ ప్రాంతం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అందులో భాగంగానే అనేక ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేసి ప్రజాపాలను సులభతరం చేసే ఉద్దేశంతో చింతూరు సబ్ డివిజన్ గా మలిచి గిరిజన అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి (ఐటిడిఏ) ఐఏఎస్ స్థాయి అధికారులను నియమించింది అధికార కార్యాలయాలు ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో అదనపు గదులు భవనం నిర్మాణాన్ని ప్రభుత్వం గిరిజన బాలికల భద్రత కోసం కోట్ల రూపాయలు వెచ్చించి భవనాలు నిర్మిస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం నాణ్యతకు తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చింతూరులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో సమగ్ర శిక్ష అభియాన్



నిధులతో రూ. 2.55 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు వసతి గృహ భవనంలో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా పక్కన పెట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణానికి వినియోగిస్తున్న ఇటుకలు వర్షం తగలగానే బూడిదలా కరిగిపోతున్నాయని, చేత్తో నొక్కినా ముక్కలవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నాసిరకం ఇటుకలతో గోడలు కట్టి కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ నిర్మాణం ఐటిడిఏ కార్యాలయానికి అతి సమీపంలోనే జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, ఇంజినీర్లు నిర్మాణ పనులను సక్రమంగా పర్యవేక్షించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులు చేస్తున్న కూలీలే "ఇప్పటి వరకు ఒక్క ఇంజినీరు కూడా వచ్చి పనులు పరిశీలించలేదు. మాకు చెప్పినట్టే పని చేస్తున్నాం" అని చెప్పినట్లు సమాచారం. చింతూరు వంటి అధిక వర్షపాతం ప్రాంతంలో నాసిరకం ఇటుకలతో నిర్మించిన భవనం ఎంతకాలం నిలబడుతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రేపు ఈ భవనంలో వందలాది గిరిజన బాలికలు నివసించాల్సి ఉన్న నేపథ్యంలో, ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికులు వెంటనే ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణ నాణ్యతపై సాంకేతిక బృందంతో విచారణ నిర్వహించాలని, నాసిరకం సామగ్రి వాడినట్లు తేలితే సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించని అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## దేవరపల్లిలో చోరీ కేసు ఛేదన
## ముగ్గురు అరెస్టు, బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం



**దేవరపల్లి , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలోని బండారు వీధికి చెందిన చొక్కాకుల దేవుడమ్మ ఇంట్లో ఈ నెల 4న జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, దొంగిలించిన బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో ఒకరు జువెనైల్ బాలుడు కాగా, మరో ఇద్దరు వేమల తరుణ్, బండారు దేముడు నాయుడుగా గుర్తించారు. ఇద్దరూ బండారు వీధికి చెందినవారే. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నిందితులు గత నెల రోజులుగా దేవుడమ్మ ఇంటిని కనిపెడుతూ వచ్చారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల తర్వాత ఇంట్లో ఎవరూ ఉండరని, ఇల్లు గ్రామానికి కొంత దూరంగా ఒంటరిగా ఉంటుందని గమనించి పథకం వేశారు. 04-08-2026 ఉదయం 11 గంటల తర్వాత ముగ్గురు ఇంటి వెనుక ఉన్న బాత్రూమ్ గోడపై నుంచి మేడపైకి ఎక్కారు. అక్కడి నుంచి మెట్ల ద్వారా లోపలికి వెళ్లి, బెడ్‌రూమ్‌లోని బీరువాను ఇనుప రాడ్‌తో బలవంతంగా పగలగొట్టారు. వారు అందులో నుంచి ఒక మంగళసూత్రం, రెండు జతల చెవిపోగులు, మూడు జతల వెండి పట్టీలు, ఒక సిగ్గుబిళ్ళ, ఒక వెండి ఉంగరం మరియు నగదు రూ. 6,000 దోచుకెళ్లారు. దోచిన బంగారం, వెండి ఆభరణాలను దేవరపల్లి ప్రభుత్వ పాఠశాల వెనుక ఉన్న పామాయిల్ తోటలోని ఒక చెట్టు కింద గోతిలో పాతిపెట్టారు. దొంగతనానికి వాడిన ఇనుప రాడ్‌ను అక్కడే పడేశారు. నగదును ముగ్గురు చెరో రూ. 2,000 చొప్పున పంచుకున్నారు. ఈరోజు పోలీసులకు అందిన సమాచారం మేరకు, కాశీపురం నుంచి రైవాడ వెళ్లే రహదారిపై పారిపోయేందుకు యత్నిస్తున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారు. విచారణ అనంతరం వారి వద్ద నుంచి దొంగిలించిన ఆభరణాలన్నింటినీ స్వాధీనం చేసుకున్నారు. తదుపరి ముగ్గురు నిందితులను సంబంధిత న్యాయ స్థానంలో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## జీవిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కు 14 వినతులు

### జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకార రావు



**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 14 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో సీపీలు, డీసీపీలు, ఏసీపీ లతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీ లో ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్" కార్యక్రమానికి సంబంధించి 14 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 02, ఈస్ట్ జోన్ కు 03, సౌత్ జోన్ కు 04, నార్త్ జోన్ కు 02, పెందుర్తి జోన్ కు 03 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను/ ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.


# చినగంగవరం సమస్యలపై ప్రజాదర్బార్‌లో జికె వినతి

## జేసీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పణ



దేవరాపల్లి , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) : మండలంలోని గరిసింగి పంచాయతీ పరిధి చినగంగవరం గ్రామంలోని దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ నాయకుడు గుట్రెడ్డి కొండలరావు (జికె) శుక్రవారం కె.కోటపాడులో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తికి వినతిపత్రం అందజేశారు. గ్రామ మెయిన్ రోడ్డు మదుం నుంచి రొప్పల చంద్రశేఖర్ ఇంటి వరకు ఉన్న విద్యుత్ లైన్ వైర్లు తరచూ తెగిపోతూ మరమ్మతులకు గురవుతున్నాయని జికె తెలిపారు. దీంతో రోజూ కరెంటు కోతలు పడుతున్నాయని, రైతులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. ఈ విషయంపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. పాత స్తంభాలు, వైర్లను మార్చి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. గరిసింగి పంచాయతీ పరిధిలోని 11 శివారు గ్రామాలకు ఒకే రేషన్ డిపో ఉండటంతో వృద్ధులు, మహిళలు రేషన్ తెచ్చుకోవడానికి చాలా దూరం వెళ్లాల్సి వస్తోందని వివరించారు. చినగంగవరంలో ప్రత్యేకంగా మరో రేషన్ డిపో ఏర్పాటు చేయాలని, అది కుదరకపోతే ప్రతి నెల కనీసం 4 రోజులు గ్రామంలోనే రేషన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవిలో తాగునీటి కొరత ఉందని, పైప్‌లైన్ లీకేజీలను వెంటనే సరిచేయాలని కోరారు. గ్రామ ప్రధాన రహదారి గోతులతో ఉందని, డ్రైనేజీ సరిగా లేక వర్షాలకు రోడ్లు జలమయం మవుతున్నాయని, తక్షణ మరమ్మతులు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని, అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. సబ్ సెంటర్‌లో డాక్టర్, మందుల కొరత ఉందని, వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. వృద్ధాప్య, వికలాంగ పెన్షన్లు కొందరికి పెండింగ్‌లో ఉన్నాయని, అర్హులందరికీ వెంటనే మంజూరు చేయాలని కోరారు. గ్రామ యువతకు ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నపత్రంలో సూచించారు. అనంతరం జికె మాట్లాడుతూ "ప్రాథమిక సౌకర్యాల కోసం చినగంగవరం ప్రజలు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలి" అని అన్నారు. వినతిపత్రం స్వీకరించిన జేసీ శౌర్యమాన్ పటేల్, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# దిశ రద్దు మహిళా భద్రతకు గొడ్డలిపెట్టు : డబ్బీరు ప్రశాంతి పట్నాయక్



తగరపువలస , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) : మహిళా భద్రతపై గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక 'దిశ చట్టాన్ని' ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేయడాన్ని వైఎస్సార్‌సీపీ భీమిలి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ తీవ్రంగా తప్పుబట్టారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం తీసుకున్న మహిళా వ్యతిరేక విధానాలపై నిప్పులు చెరిగారు. మహిళల రక్షణపై కూటమి ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ నిర్ణయం తోనే స్పష్టమైందని మండిపడ్డారు. నేరస్థులకు 21 రోజుల్లోనే కఠిన శిక్షలు పడి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూసే దిశ చట్టాన్ని హోం మంత్రి అనిత తప్పు బట్టడం అత్యంత దురదృష్టకరమని ప్రశాంతి పట్నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు మహిళా భద్రతపై ఆకాశమంత మాటలు చెప్పిన చంద్రబాబు నాయుడు, అధికారం చేపట్టి గానే దిశ చట్టాన్ని రద్దు చేసి తన అసలు నైజాన్ని బయట పెట్టుకున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న కేంద్ర బి.ఎన్.ఎస్ చట్టాలు వేరని, స్థానికంగా మహిళలకు తక్షణ రక్షణ నిచ్చే దిశ చట్టం వేరని ఆమె స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ద్వారా వేగంగా విచారణ జరిపి 21 రోజుల్లోనే నిందితులకు శిక్ష పడేలా చట్టాన్ని తెచ్చామని వివరించారు. కూటమి ప్రభుత్వ తుగ్లక్ నిర్ణయం వల్ల ఇప్పుడు ఈ వ్యవస్థ మొత్తం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడిందని, దీనివల్ల నేరస్థులు మరింత రెచ్చిపోయే అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా లోకానికి ఘోర అవమానందేశమంతా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న తరుణంలో, మహిళలకు రక్షణ కల్పించే చట్టాన్ని రద్దు చేయడం యావత్ మహిళా లోకాన్ని అవమానించ డమేనని ప్రశాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మహిళల కు ఇచ్చిన హామీలను వెనక్కి తీసుకోవ డమేనని, ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని ప్రశాంతి పట్నాయక్ డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రపంచ ఏనుగుల దినోత్సవం



అనంతగిరి , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) : మండలంలో పెద్దబిడ్డ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల లో ప్రపంచ ఏనుగుల దినోత్సవం పురస్కరించుకొని ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఎన్ సీతారాం ఆధ్వర్యంలో ఫారెస్ట్ సిబ్బంది, పెద్దబిడ్డ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు కోగేశ్వరరావు అలాగే విద్యార్థులతో ప్రపంచ ఏనుగుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భం గా ఫారెస్ట్ అధికారి అవగాహన చేస్తూ ఏనుగు వలన పర్యావరణంనకు జరిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి ప్రతిభవంతులకు బహుమతులు బహుకరించారు. ముందుగా పాఠశాల విద్యార్థులు పాఠశాల సిబ్బంది, అటవీ శాఖ సంయుక్తంగా ర్యాలీ నిర్వహించి పర్యావరణ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో సేల్సియనమ్ నవిషియేట్ బ్యాచ్ రీయూనియన్ వేడుకలు ఘనంగా



విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) : విశాఖపట్నంలోని సెయింట్ అలోసియస్ ఆంగ్లో ఇండియన్ హైస్కూల్ ప్రాంగణంలో 1990--1991 సేల్సియనమ్ నవిషియేట్ బ్యాచ్ రీయూనియన్ సమ్మిట్ రెవరెండ్ ఫాదర్ దేవపల్లి జయప్రకాశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మాజీ నవిషియేట్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పాత జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ఆధ్యాత్మిక సమావేశాలు, అనుభవాల పంచుకోలు, స్నేహ సమ్మేళనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఫాదర్ సంతోష్ తన సాక్సోఫోన్ సంగీత ప్రదర్శనతో చిన్నారులను, అతిథులను విశేషంగా అలరించారు. సాక్సోఫోన్ మధుర స్వరాలకు పిల్లలు ఎంతో ఆనందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు విశేష కృషి చేసిన రెవరెండ్ ఫాదర్ దేవపల్లి జయప్రకాశ్ గారిని రీయూనియన్ గ్రూప్ సభ్యులు ఘనంగా సత్కరించి, తమ కృతజ్ఞతలు తెలియజేశారు. పరస్పర బంధాలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు సమాజ సేవలో కలిసి పనిచేయాలనే సంకల్పాన్ని సభ్యులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మత గురువులు, మాజీ సభ్యులు, సిస్టర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఆహ్వానితులు పాల్గొన్నారు.

# సబ్సిడీ బియ్యం కౌంటర్ ప్రారంభించిన గంటా



భీమునిపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) : కొమ్మాది రైతుబజార్ లో సబ్సిడీ ధరకు బియ్యం అందజేసే ప్రత్యేక కౌంటర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు శుక్రవారం ప్రారంభించారు. బహిరంగ మార్కెట్ లో రూ. 62 గా ఉన్న కేజీ స్టీమ్డ్ బియ్యాన్ని రూ.52కు.. రూ. 58 కు విక్రయిస్తున్న రా బియ్యం రూ. 50కు అందజేస్తున్నట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 115 రైతు బజా ర్లు, 500 రైస్ మిల్లుల ఔట్ లెట్ స్టోర్ లలో తగ్గింపు ధరలకు ఈ రెండు రకాల బియ్యం లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, నాగోతి సత్యనారాయణ, పిల్లా వెంకట్రావు, మామిడి దుర్గారావు, కానూరు అచ్యుతరావు, గడ్డి శ్రీను, నాగోతి సూర్య ప్రకాష్, బోయి రమాదేవి, కాళ్ల నగేష్ కుమార్, కురుమిన లీలావతి, జేడీ పి.సుధాకర్, డీడీ శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొన్నాడ లక్ష్మణ స్వామి జయంతి వేడుకలు



**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా ప్రకటించిన పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతి సందర్భంగా, నగర పోలీసు కమిషనరేట్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి,ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ పొన్నమండ లక్ష్మణస్వామి వర్మని స్మరించుకుంటూ వెనుకబడిన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక అభ్యున్నతికి విశేష కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, విద్యావేత్త, సామాజిక చైతన్యవేత్త అదేవిధంగా ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలందించారని, ప్రముఖ సంఘ సంస్కర్తగా, అగ్నికుల క్షత్రియ జాతిపితగా సేవలందించారని కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.

## చేనేత కార్మికుల అండగా కూటమి ఎప్పుడు పెట్టు



**లావేరు , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** జాతీయ చేనేత కార్మికుల దినోత్సవ సందర్భంగా ఈరోజు స్థానిక ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు న క్యాంప్ కార్యాలయంలో చేనేత కార్మికులు సాలువుతో సత్కరించి సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు విద్యుత్తు రాయితీలు 50 ఏళ్లకే పింఛన్ తదితర పథకాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు అదేవిధంగా మార్కెట్లో చేనేత వస్త్రాలకు డిమాండ్ ఉందని తెలిపారు రానున్న రోజుల్లో చేనేత వస్త్రాలకు మంచి గిరాకీ ఉండేవిధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా సదుపాయం కల్పిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అప్పాపురం గ్రామానికి చెందిన చేనేత కార్మికులు అదేవిధంగా తెలుగుదేశం నాయకులు ముప్పిడి సురేష్ పిన్నింటి మధుబాబు పిన్నింటి మధుబాబు కింతలి తేజేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు

# శ్రీ ప్రకాష్ లో ఘనంగా ప్రారంభమైన సీబీఎస్ఇ సౌత్ జోన్-1 హ్యాండ్ బాల్ పోటీలు

**పాయకరావుపేట , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలో సీబీఎస్ఇ సౌత్ జోన్-1 హ్యాండ్ బాల్ పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు రాష్ట్రాల సీబీఎస్ఇ స్కూల్స్ నుండి సుమారు 2500 మంది క్రీడాకారులు అండర్-14,17,19 బాల బాలికల విభాగాల్లో పాల్గొనడానికి విచ్చేసారు. ఈ పోటీలను ప్రముఖ కెమికల్ ఇంజనీరింగ్ శాస్త్రవేత్త మరియు రిటైర్డ్ జనరల్ మేనేజర్ (టెక్నికల్), ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్ , తణుకు ఎల్ నగేష్ కుమార్ ప్రారంభించారు. ప్రారంభ మ్యాచ్ సర్ సి.ఆర్.రెడ్డి పబ్లిక్ స్కూల్, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ మరియు పి.ఎస్.బి.బి. మిలీనియం స్కూల్, కోయంబత్తూరు, తమిళనాడు జట్ల మధ్య జరుగగా పి.ఎస్.బి.బి. మిలీనియం స్కూల్, కోయంబత్తూరు, తమిళనాడు జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎల్. నగేష్ కుమార్ మాట్లాడుతూ... ఇంతమంది విద్యార్థులు ఒకేచోట క్రీడల నందు పాల్గొనడం ఆనందదాయకమని, పోటీల నందు పాల్గొనడానికి విచ్చేసిన ప్రతీ విద్యార్థి విజేత అని, గెలుపు, ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించేవారే అసలైన విజేత అని ఆయన తెలిపారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ 4 రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, రాత్రి సమయంలో కూడా ఫ్లడ్ లైట్స్ వెలుతురు లో ఈ పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్. మూర్తి, ప్రిన్సిపల్ రవి, సీబీఎస్ఇ పర్యవేక్షకులు స్వామి, వివిద రాష్ట్రాల సీబీఎస్ఇ పాఠశాలల కు చెందిన క్రీడాకారులు, జట్లు కోచ్లు, మేనేజర్లు పాల్గొన్నారు.



**మొదటి రోజు పోటీల వివరాలు :**

ఎరైజ్ ఇంటర్నేషనల్ స్కూల్, కురంగు చావడి, తమిళనాడు జం ఏ ఆర్ బి ఇంటర్నేషనల్ స్కూల్, తలక్కారై, తమిళనాడు గెలిచిన జట్టు ఏ ఆర్ బి ఇంటర్నేషనల్ స్కూల్, తలక్కారై, తమిళనాడు..ఎస్ వి వి పి ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆళ్వార్ స్కూల్ విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ జం పీస్ ఆన్ గ్రీన్ ఎర్త్ పబ్లిక్ స్కూల్, కున్రత్తూర్, తమిళనాడు ..గెలిచిన జట్టు పీస్ ఆన్ గ్రీన్ ఎర్త్ పబ్లిక్ స్కూల్, కున్రత్తూర్, తమిళనాడు..వెస్ట్ బెర్రీ స్కూల్, తెనాలి, ఆంధ్రప్రదేశ్ జం జికె శెట్టి వివిఎస్ స్కూల్, అంబత్తూర్, తమిళనాడు.. గెలిచిన జట్టు జి కె శెట్టి వి వి ఎస్ స్కూల్, అంబత్తూర్, తమిళనాడు..ఫార్చ్యూన్ బటర్ ఫ్లై స్కూల్, కడతల్, తెలంగాణా జం స్లాట్ ది స్కూల్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ .. గెలిచిన జట్టు స్లాట్ ది స్కూల్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్..ఆర్ జి ఎం ఇంటర్నేషనల్ స్కూల్, నంద్యాల, ఆంధ్రప్రదేశ్ జం వెలమల విద్యాలయం, మీనంబాకం, తమిళనాడు .. గెలిచిన జట్టు వెలమల విద్యాలయం, మీనంబాకం, తమిళనాడు.. శ్రీ క్రిష్ ఇంటర్నేషనల్ స్కూల్, రెడ్ హిల్స్, తమిళనాడు జం వెలమల విద్యాలయం, మంగాడు,తమిళనాడు ..గెలిచిన జట్టు వెలమల విద్యాలయం, మంగాడు, తమిళనాడు.. ఫార్చ్యూన్ బటర్ ఫ్లై స్కూల్, కడతల్, తెలంగాణా జం మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్ గెలిచిన జట్టు మాంటిస్సోరి ఎలైట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, అనంతపూర్, ఆంధ్రప్రదేశ్.. సృష్టి వరల్డ్ స్కూల్, ఉక్కునగరం, ఆంధ్రప్రదేశ్ జం కెఆర్ఎమ్ పబ్లిక్ స్కూల్, పెరంబూరు, చెన్నై.. గెలిచిన జట్టు కెఆర్ఎమ్ పబ్లిక్ స్కూల్, పెరంబూరు, చెన్నై.. చిరాక్ ఇంటర్నేషనల్ స్కూల్, కొండాపూర్, తెలంగాణ జం మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం స్కూల్, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్ ..గెలిచిన జట్టు మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం స్కూల్, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్.. శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట, ఆంధ్రప్రదేశ్ జం వెలమల విద్యాలయం, అన్నంబాకం, తమిళనాడు ..గెలిచిన జట్టు శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట, ఆంధ్రప్రదేశ్

# జీసీసీ లో కమీషన్ రాజ్యం !??

**- గడువు ముగిసిన సరుకులను గిరిజనులకు సరఫరా?**
**- డి ఎం కృష్ణ ప్రసాద్ పై సంచలన ఆరోపణలు - "!??**




**పాడేరు , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన సహకార సంస్థ జీసీసీ డివిజనల్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ వ్యవహార శైలిపై తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. జీసీసికి సరఫరా అయ్యే సరుకుల్లో ప్రత్యేకించి తనకు అనుకూలమైన టెండర్లు, ఆర్డర్లు ఇచ్చిన వారి దగ్గర నుండే సరుకులు తీసుకుంటున్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.వారు ఇచ్చే కమీషన్ కోసం కక్కుర్తిపడి, గడువు ముగిసిన ఎక్స్పైర్ డేట్ సరుకులను కూడా ఏజెన్సీ, గిరిజన



ప్రాంతాల నుండి పాఠశాలల వరకు సరఫరా చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేస్తున్నారు. "జీసీసీ అంటేనే గిరిజన భవిష్యత్తు. అలాంటి జీసీని ఇలాంటి వ్యక్తుల చేతుల్లో పెట్టడం సరికాదు" అంటూ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్వతీపురం జిల్లా డి.ఎల్.పురం డిపో మేనేజర్ గా ఉన్నప్పుడే అవినీతిలో ముందున్నారని, ఇప్పుడు జిల్లా మొత్తం జీసీసీని తన కనుసైగల్లో నడిపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల పేర్లు చెప్పి సేల్స్ మెన్ ల నుండి కింది స్థాయి ఉద్యోగుల వరకు వసూళ్లు చేస్తున్నారని, ఎవరైనా ప్రశ్నిస్తే "ఉద్యోగం నుండి తీసేస్తా" అంటూ బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు.తనకు అనుకూలంగా లేని అధికారులను పక్కన పెట్టి అవినీతి అధికారులను దగ్గర పెట్టుకుని మొత్తం వ్యవహారం నడిపిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి డి ఎం మాకొద్దు అంటూ గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గిరిజనుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి అవినీతి అధికారిపై ఉన్నతాధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అంబులెన్స్ కోసం నిరీక్షణలో గిరిజన బాలిక మృతి..!?

- మెరుగైన చికిత్స కోసం రిఫర్ చేసినా వాహనం అందక ఆలస్యం జరిగిందని బంధువుల ఆవేదన
- ఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్



**పోలవరం జిల్లా (చింతూరు , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** పోలవరం జిల్లా చింతూరు మండలంలో నాలుగేళ్ల గిరిజన బాలిక మృతి విషాదాన్ని మిగిల్చింది. పెద్ద సీతనపల్లి గ్రామానికి చెందిన సోడి పాపయ్య కుమార్తె లాస్య (4) మలేరియా జ్వరంతో అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు సమాచారం. అయితే ఆ సమయంలో ప్రభుత్వ అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో భద్రాచలం తరలించడంలో తీవ్ర జాప్యం జరిగిందని బాలిక తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. బంధువుల కథనం ప్రకారం, ఐటీడీఏకు చెందిన అంబులెన్స్ ఉన్నప్పటికీ అందులో డీజిల్ లేదని చెప్పడంతో దానిని వినియోగించుకో లేకపోయామని, మరోవైపు ప్రైవేట్ వాహనం ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్థోమత కూడా లేకపోవడంతో చికిత్సలో ఆలస్యం జరిగి బాలిక మృతి చెందినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా కార్యదర్శి డి.వి.ఎస్. రమణారెడ్డి ఆసుపత్రికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మద్దతు ప్రకటించారు.

### మృతదేహంతో ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా

బీజేపీ జిల్లా కార్యదర్శి డి.వి.ఎస్. రమణారెడ్డి ఆధ్వర్యంలో లాస్య మృతదేహంతో చింతూరులోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలూ అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐటీడీఏ ఆధ్వర్యంలోని అంబులెన్స్ ఎప్పటికప్పుడు సేవలకు సిద్ధంగా ఉండేలా డీజిల్ వంటి మౌలిక అవసరాల్లో ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.

# చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

**పాయకరావుపేట , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుక్రవారం పాయకరావుపేటలో "నేతన్న సేవలో" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరుకాగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు నేసిన చీరను కొనుగోలు చేసి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ... చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, అది భారతీయ సంస్కృతి, సంప్రదాయం, కళాత్మక నైపుణ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. తరతరాలుగా చేనేత కళాకారులు తమ అపూర్వమైన ప్రతిభతో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని కొనియాడారు. అనకాపల్లి జిల్లాకు చేనేత రంగంలో విశిష్ట స్థానం ఉందని ఇక్కడి నేతన్నలు తయారు చేస్తున్న వస్త్రాలు నాణ్యతతో పాటు మన సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. వారి కృషి ప్రశంసనీయమన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని హోంమంత్రి స్పష్టం చేశారు. స్వంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి "నేతన్న సేవలో" పథకం ద్వారా ఈ ఏడాది నుంచి 25 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. అలాగే చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నేతన్నల జీవనోపాధి బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవం చేనేత ఉద్యమం నుంచే ఆవిర్భవించినదని గుర్తు చేసిన ఆమె రాష్ట్రంలో అనేక చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. చేనేత రంగంలో సుమారు 70 శాతం మంది మహిళలే పనిచేస్తున్నారని వారి ఆర్థిక సాధికారతలో ఈ రంగం కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సులోనే పింఛన్ అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన



హోంమంత్రి, గతంలో అన్నా క్యాంటీన్లను మూసి వేశారని, ప్రజా వేదికను కూల్చివేశారని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని హోంమంత్రి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్థానిక అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అగ్నికుల క్షత్రియుల అభ్యున్నతికి లక్ష్మణస్వామి వర్మ విశేష కృషి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్





**అనకాపల్లి ( కలెక్టరేట్) , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** అగ్నికుల క్షత్రియుల జాతిపిత పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ, పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ అగ్నికుల క్షత్రియుల అభ్యున్నతికి, పేదల సంక్షేమానికి విశేష కృషి చేసిన గొప్ప సమాజ సంస్కర్త అని కొనియాడారు. ఆయుర్వేద రంగంలోనూ ఆయన విశిష్ట సేవలు అందించారని తెలిపారు. అగ్నికుల క్షత్రియులకు అధికారిక గుర్తింపు తీసుకురావడంలో పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ  కీలక పాత్ర పోషించారని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలను భావితరాలకు పరిచయం చేసి, స్మరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర, జిల్లా ప్రణాళిక అధికారి రామారావు, బీసీ సంక్షేమ అధికారిణి శ్రీదేవి, బీసీ సంఘాల నాయకులు, కమ్యూనిటీ సభ్యులు, సిబ్బంది  పాల్గొన్నారు.

# గ్రామీణులకు నాణ్యమైన వైద్యం అందాలి : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**తిలారు , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన వైద్యం అందించాలని తెలిపారు. మందులు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? సిబ్బంది పనితీరు తదితర అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి




ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు : జాయింట్ కలెక్టర్ సార్యమాన్ పటేల్



**అనకాపల్లి , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పకడ్బందీగా, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సార్యమాన్ పటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కె.కోటపాడు మండలం లో గల శ్రీ రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి లో యన్.టి.ఆర్ మైదానంలో జరగబోయే వివిధ ఏర్పాటు, అనగా పిఏ సిస్టం విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, బారికేడ్లు, అగ్నిమాపక, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు,విశిష్ట అతిథులకు ప్రత్యేకంగా స్థల ఏర్పాట్లు చేసి, వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ శాఖ భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పరేడ్ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ శాఖ కార్యక్రమం జరిగే ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, ఫాగింగ్, తాగునీటి సౌకర్యం కల్పించి, ఆకర్షణీయంగా అలంకరించాలని సూచించారు. రోడ్లు ఁ భవనాల శాఖ (ఆర్ ఁ బి) వేదిక నిర్మాణం, వీఐపీ గ్యాలరీ, బ్యారికేడ్లు, కుర్చీలు, షామియానాలు తదితర ఏర్పాట్లను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యామ్నాయంగా జనరేటర్ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్స్, వైద్య బృందం, అత్యవసర మందులు అందుబాటులో ఉంచి అవసరమైన వైద్య సేవలు కల్పించాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకొని అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు విద్యాశాఖ విద్యార్థులతో దేశభక్తిని చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు, పరేడ్, మార్చ్‌పాస్ట్‌ను క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. రవాణా శాఖ విద్యార్థులు, కళాకారులు, పాల్గొనే అధికారుల రవాణాకు అవసరమైన బస్సులను సమయపాలనకి అందుబాటులో ఉంచాలని సూచించారు. సమాచార ఁ పౌర సంబంధాల శాఖ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు మీడియా సమన్వయం, ఫోటోలు, వీడియోలు, పత్రికా ప్రకటనలు సకాలంలో విడుదల చేయాలని, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ను ముందుగా చెక్ చేసుకోవాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో విశేష సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాల ప్రదానం, వివిధ శాఖల శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు సమయపాలనతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశంస పత్రాలకు అర్హత కలిగిన ఉద్యోగుల పేర్లను 10వ తేదీ సాయంత్రం లోగా సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైనవని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అనకాపల్లి ఆర్.డి.ఓ షేక్ ఆయేషా, పోలీసు, మున్సిపల్, విద్య, వైద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, రవాణా శాఖ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మార్గదర్శకాల ప్రకారం ఆహార భద్రత పథకాలను పక్కాగా అమలు చేయాలి

**- రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీరెడ్డి**
**- జిల్లాలో ఆహార భద్రతా పథకాల అమలుపై ఆకస్మిక తనిఖీలు**



**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని ఆహార భద్రతా పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన విశాఖపట్నం జిల్లాలో ఆహార భద్రతా పథకాల అమలుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పెదవాల్తేరు--2, ఆదర్శనగర్--1, పెద్దజాలారిపేట--1, 4, 5 అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థుల హాజరు, గుడ్లు, పాలు, నూనె, రేషన్ సరుకుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, భౌతిక నిల్వలను పరిశీలించారు. ఆదర్శనగర్--1 అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్ల కొరతను గుర్తించారు. స్టాక్ నమోదులకు, భౌతిక నిల్వలకు మధ్య వ్యత్యాసాలు ఉండటంతో పాటు దెబ్బతిన్న గుడ్లు, ఇతర లోపాలను గమనించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.అనంతరం పెద్దజాలారిపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, గోపాలపట్నం జెడ్పీ హైస్కూల్, చిన్నముషిడి రాజుపాలెం ఎంపీపీ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం) అమలు, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ పాటిస్తున్న తీరును, స్టాక్ రిజిస్టర్లు, భౌతిక నిల్వలను నిశితంగా పరిశీలించారు. గోపాలపట్నం జెడ్పీ హైస్కూల్‌లో స్టాక్ రిజిస్టర్‌లో 697 గుడ్లు నమోదై ఉండగా, భౌతికంగా 1,350 గుడ్లు ఉండటంతో 683 గుడ్లు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. అలాగే చిన్నముషిడి రాజుపాలెం ఎంపీపీ పాఠశాలలో జూలై నాలుగో దశకు చెందిన 180 బ్రౌన్ గుడ్లు నిల్వలో ఉన్నట్లు గుర్తించి, సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం సహాయ సంచాలకులను ఆదేశించారు. తదుపరి పెదవాల్తేరు, పెద్దజాలారిపేట ఫెయిర్ ప్రైస్ షాపులను తనిఖీ చేసి బియ్యం నిల్వలు, ఈ-పాస్ యంత్రాల నిర్వహణ, రేషన్ కార్డుల నమోదును పరిశీలించారు. అలాగే సర్కిల్--1 ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి సరుకుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. కొన్ని కేంద్రాల్లో రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యం, సరుకుల నిల్వల నమోదులో లోపాలు, పంపిణీ విధానంలో వ్యత్యాసాలను గుర్తించిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం, నిత్యావసర వస్తువులు ఎటువంటి అంతరాయం లేకుండా అందేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పేర్కొన్నారు.సివిల్ సప్లైస్, ఐసీడీఎస్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, విద్యాశాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.








# ప్రకృతి ఆధారంగా పంటలు పండించండి

**భూమిని విష రసాయనాలతో నింపొద్దు : ప్రాజెక్టు మేనేజర్ సత్య శ్యామల**

**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** ప్రకృతి ఆధారంగా పంటలు పండించండి అని ఎపిసిఎన్ఎఫ్ విశాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి సత్య శ్యామల కోరారు. శుక్రవారం ఉదయం విశాఖ జంతుప్రదర్శనశాలకు చేరువలో ఉన్న విశాఖ వ్యాలీ విద్యాసంస్థ లో ప్రిన్సిపాల్ ఈశ్వరి ప్రభాకర్ అధ్యక్షతన విద్యార్థులు కూరగాయలు, ఆకుకూరలు, ట్రే నర్సరీ, ఒక ప్రాచీన గ్రామం మినియేచర్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సత్యశ్యామల మాట్లాడుతూ భూమిని విష రసాయనాలతో నింపొద్దు అని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలే ఆరోగ్యకరం అని వివరించారు. విద్యార్థులకు ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం విషయం లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించడం అవసరం అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి వద్ద కూరగాయలు పండించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్





ఈశ్వరి ప్రభాకర్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు అన్ని రకాల కళల పట్ల శిక్షణ ఇవ్వడం జరిగుతోంది అని వివరించారు.

అంతే కాక ఆయా విభాగాలకు ఇంచార్జ్ లను ఏర్పాటు చేశామని వివరించారు. విద్యార్థులకు ఎన్ని విధాలుగా ఏమేమి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతుంది తెలియజేశారు. తమ విద్యార్థులకు అన్ని రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరిగుతోంది అని పేర్కొన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకోవడం, పర్యావరణ పరిరక్షణ, శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలని వారికి అవగాహన కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రి స్కిల్ సిఇఒ వి. మెహర్ ప్రసాద్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పాల్గొని మాట్లాడారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా గంజి సాంబశివరావు



**రోలుగుంట , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** రోలుగుంట బిజెపి మండల అధ్యక్షుడిగా గజ్జి సాంబశివరావు ఎన్నిక. రోలుగుంట మండల భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా గజ్జి సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పచ్చిగోళ్ళ ఈశ్వరరావును నియమించారు. జిల్లా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రోలుగుంటలో జరిగిన నూతన మండల కమిటీ నియామక కార్యక్రమానికి సీనియర్ నాయకులు పొన్నగంటి అప్పారావు, రోలుగుంట ఇన్చార్జ్ దూది రాజేష్, అనకాపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమణమూర్తి, నాగేశ్వరరావు తదితరులు హాజరై నూతన పదాధికారులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి సలీం ప్రధాన కార్యదర్శి మామిడి రమణ, వైస్ ప్రెసిడెంట్ చిటికెలు వెంకటరమణ, చోడవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కర్రి తమ్మి నాయుడు, మైనార్టీ యువ మోర్చా విభాగం నుంచి రెడ్డి త్రిమూర్తులుతో పాటు వివిధ మోర్చాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 4 గురు పేకాటరాయుళ్ళు అరెస్ట్



**భీమునిపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** బహిరంగంగా పేకాట ఆడుతున్న 4 గురు వ్యక్తులను భీమిలి పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. పోలీసులకు అందిన నమ్మదగిన సమాచారం మేరకు మండలం లోని చిన ఉప్పాడ గ్రామ శివారులోని లేఔట్ వద్ద పేకాట ఆడుతున్న కొత్తూరు కు చెందిన మైలపల్లి అప్పలరాజు, చినమన అప్పలరాజు, చిన్న ఉప్పాడ కు చెందిన సుర శ్రీరాం, చేపల దిబ్బడి పాలెం కు చెందిన కూరందాసు ఎల్లాజీ లను అదుపులోకి తీసుకుని వారినుండి రూ.2,200/- స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు భీమిలి పోలీసులు తెలియచేసారు.

## కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలు

**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** కొబ్బరినీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. లేత కొబ్బరి నీళ్లలో అనేక సూక్ష్మ పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్, పొటాషియం, సోడియం అత్యధికంగా ఉండి శరీరంలో వ్యాధినిరోధక శక్తి పెంచి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ నీటిలోని కాల్షియం ఎముకల్ని, పళ్ళను దృఢంగా ఉంచి, కండరాల బలోపేతానికి సహకరిస్తుంది. శరీరంలో సహజ లవణాల్ని కోల్పోయినప్పుడు కలిగే అలసట నుంచి కొబ్బరి నీరు కాపాడుతుంది. విరోచనాలతో ఇబ్బంది పడే వారు శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు కొబ్బరి నీరు తాగాలి. మెగ్నిషి యం , క్యాల్షియం, పొటాషియం, సోడియం వంటి పోషకాలు ఉన్న కొబ్బరి నీరు తాగడం వల్ల గర్భవతులకు మలబద్ధకం, జీర్ణకోశంలో సమస్యలు తలెత్తవు.పాలిచ్చే తల్లులు నీళ్ల తాగితే పాల ద్వారా వారి బిడ్డలకు ఈ పోష కాలు అందుతాయి.

# 10వ డీఎస్సీ అక్రమాలు నిరసిస్తూ బైక్ ర్యాలీ

### - దక్షిణ పార్టీ కార్యాలయంలో వార్డు నేతలతో సమన్వయ కమిటీ సమావేశం
### - విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి పిలుపు

**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** టీచర్ పోస్టుల ఉద్యోగాలు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డీఎస్సీ పరీక్షల్లో జరిగిన అవకతవకలు నిరసిస్తూ దక్షిణ వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆసీలమెట్ట పార్టీ కార్యాలయంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బోలవరపు జాన్ వెస్లీ తో కలిసి శుక్రవారం వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 గంటలకు జగదాంబ జంక్షన్ నుండి టౌన్ కొత్త రోడ్డు వరకు బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు. ఆయా వార్డుల నుండి బైక్ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 14 వార్డుల అధ్యక్షులు అందరూ సమన్వయం చేయాలని, నిరుద్యోగ యువతకు చంద్రబాబు చేసిన అన్యాయాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చైతన్య పరచాలన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అనర్హుడని, తక్షణమే ఆ శాఖకు చిత్త శుద్ధితో



తప్పుకోవాలని వాసుపల్లి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎన్నికల్లో వైయస్సార్సీపీ జెండా ఎగరనున్నదని వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజలు మళ్లీ జగనన్న పాలనను కోరుకుంటున్నారని, కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు యువత మేల్కొని చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ దగాపై జరగనున్న ఈ ర్యాలీకి ప్రతి ఒక్కరు హాజరుకావాలని వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. వార్డు అధ్యక్షులు పీతల వాసు, దస్మతుల మాణిక్యాల రావు, దొడ్డి బాపూఆనంద్, రాజారెడ్డి,మొహమ్మద్ షకీల్,ముజేబ్ ఖాన్, భీశెట్టి ప్రసాద్, స్టేట్ నాయకులు కనకల ఈశ్వర్,లండ రమణ, దస్మాంతుల చిన్ని ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయి డేవిడ్ రాజు, జిల్లా జనరల్ సెక్రటరీ గనగల రామరాజు,వార్డ్ ప్రెసిడెంట్ జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర,జిల్లా ప్రెసిడెంట్ వడ్డది దిలీప్,షరీఫ్,జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ చోడిపిల్లి శివ,తమినేని శ్రీను,సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్ సువర్ణరాజు, ఆకుల శ్యామ్, దైవకుమార్, మాదాబత్తుల రమేష్, వార్డ్ నాయకులు దస్మతుల సంతోషి,బుడ్డి, మౌళి, సలాబ్ పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలి

### - మంత్రి నారా లోకేష్ నైతిక బాధ్యత లోకేష్ రాజీనామా చేయాలి
### - రెండో వ రోజు నిరాహార దీక్షలో పాల్గొన్న విశాఖ జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె. కె రాజు

**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఏపీ జెన్ జడ్ వార్ కార్యక్రమంలో భాగంగా, డీఎస్సీ- 2025 ఉపాధ్యాయ నియామకాలలో జరిగిన అవకతవకలకు నిరసనగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని సత్యం జంక్షన్ వద్ద 2వ రోజు శుక్రవారం రిలే నిరాహార దీక్ష ముగిసింది. 24, 44, 45, 46 వార్డు యువత విద్యార్థులు నాయకులు నిర్వహించి చేపట్టిన రెండో రోజు రిలే నిరాహార దీక్ష పాల్గొన్న వారికి కే కే రాజు విచ్చేసి సాడి పద్మా రెడ్డి, బాణాల తరుణ్, అశోక్ రెడ్డి, బాధ శ్రీను, మహదాస్య గోపి, దుర్గ ప్రసాద్,లకు నిమ్మరసం ఇచ్చి రెండవ రోజు దీక్ష విరమీశీప జేశారు. ఈ సందర్భంగా కె. కె రాజు మాట్లాడుతూ విద్య వైద్య రంగాలలో పెను మార్పులు తీసుకొచ్చిన ఘనత నాడు వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారు, నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిదేనిని, నేడు విద్య, వైద్య రంగానికి తూట్లు పొడిచిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదె నని అన్నారు. ఎన్నికలు ముందు విద్యార్థులకు, యువకులకు అండగా ఉంటామని తప్పుడు హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత యువత విద్యార్థులను మోసం చేసిన ఘనత ఈ కూటమి ప్రభుత్వందే నని, దగాపడ్డ ప్రతి డీఎస్సీ అభ్యర్థులు తరుపున, ఫీజు రియంబర్స్మెంట్ రాలేని విద్యార్థులు తరపున మా నాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మా పోరాటం కొనసాగుతూనే ఉంటాం దన్నారు. డీఎస్సీ నియమకాల్లో జరిగిన అక్రమాలు పై సిబిఐ



విచారణ జరిపించాలన్నారు ..సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా జరగా లంటే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయవలసిందే నని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు,విద్యార్థులు,మేధావులు మరియు మాజీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,నియోజకవర్గపరిశీలకులు ,బాణాల శ్రీనివాసరావు, విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీవత్సవ, వార్డ్ ప్రెసిడెంట్ పైడి రమణ,మాజీ కార్పొరేటర్లు సేనాపతి అప్పారావు, పామేటి బాబ్జి, దల్లి రామకృష్ణారెడ్డి, అల్లుశంకరరావు, కె.అనిల్ కుమార్ రాజు, వావిలాపల్లి ప్రసాద్,రెయ్యి వెంకటరమణ, ముప్పల పోలరావు,వార్డు అధ్యక్షులు హబీబ్,బొడేటి కిరణ్,దొప్ప శ్రీను ఐ.రవికుమార్, దమయంతి, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర, జోనల్,జిల్లా,నియోజకవర్గ నాయకులు దేముడుబాబు మాస్టర్,కిరణ్ రాజు, తాడిజగన్నాధరెడ్డి,అంబటి శైలేష్ .యం.సునీల్, బయ వరపు రాధా ,తిరుమలరావు, పద్మశేఖర్, రాయుడు శ్రీను,వార్డు పరిశీలకులు కర్రీ మురళీకృష్ణారెడ్డి, రాఘవులు, బద్రి,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,బోణి అప్పారావు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు హరికృష్ణ, ముప్పల సంతోష్, హరిపట్నాయక్, లక్ష్మణరావు, కోట్యాడ సూర్య,అనిల్ శర్మ, మరియు 24,44,45,46 వార్డుల సీనియర్ నాయకులు మహిళలు, సచివాలయం అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం విజ్ఞప్తి




**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** విశాఖ పట్నం లోని ఏపీ ఈపీడీసీఎల్ సీఎంఓ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు రావాడ సీతారాంకు సాదర స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు రావాడ సీతారాం కోరారు. అనంతరం అధికారులతో జరిగిన సమావేశంలో రావాడ సీతారాం మాట్లాడుతూ.. ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ముఖ్యంగా వర్కింగ్ కాంట్రాక్టులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల విషయంలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు అందేలా సంబంధిత విభాగాలు చొరవ చూపాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన తన సామాజిక సేవా కార్యక్రమాలను ప్రస్తావిస్తూ.. 2009లోనే ఎస్సీ కోఆపరేటివ్ సొసైటీని స్థాపించానని, ఆ సంస్థ ద్వారా అనేక మందికి ప్రయోజనం చేకూరిందని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు సంబంధించిన అవకాశాల్లో పారదర్శకతతో పాటు సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డైరెక్టర్ టీవీ సూర్యప్రకాష్, చీఫ్ జనరల్ మేనేజర్ డి. సుమన్ కళ్యాణి, సాల్మన్ రాజు, ఎన్. రాజాబాబు తదితర అధికారులు పాల్గొన్నారు. ఎస్ సి స్టేట్ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం పూర్వపు జర్నలిస్ట్ కావడంతో అభినందన తెలపడానికి పుష్ప గుచ్ఛశీ తో మనం ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్ ఎం.వి.ఎస్.జి. తిలక్, మనం స్టాఫ్ రిపోర్టర్ టి. శ్రీనివాస్, ఇన్నర్ వ్యూ ప్రతినిధి భాష, స్పై న్యూస్ ఎడిటర్ ఈశ్వర్ పవన్, దళిత వాయిస్ ప్రతినిధి దివాకర్ ఈరోజు పత్రిక ఎడిటర్ కిషోర్ తదితరులు కలిసి అభినందనలు తెలియచేసారు



# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామంలో పర్యటించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు విరివిగా మొక్కలు నాటడంతో పాటు, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు పచ్చదనం పెంపొందించడం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పెంపొందించేలా ప్రజలు, యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.

# దొంగల జోరు ప్రజల బేజారు...!?



**అనకాపల్లి / చీడికాడ , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని మంచాల గ్రామంలో దొంగతనాలు జోరుగా జరుగుతున్నాయని మండల రైతు పరిరక్షణ సమితి అధ్యక్షులు పాటూరి రమణ విచారణ వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో ఈ మధ్య కాలం లో రైతులు పొలాల్లో మోటార్ పంప్ సెట్లు ,మరియు రోడ్డు మార్గం లో వేసిన కరెంటు పోలు మీద ఉన్న వైర్లు కొంతమంది కట్ చేసుకుని తరలించకపోతున్నారని, రైతులు కల్లాల్లో రాత్రి పూట నాటు కోళ్లు, గొర్రి పోతులు, మేకలు, దొంగతనాలు జరుగుతున్నాయనీ. 06/08/2026 రాత్రి 11 గంటల సమయం లో పాటూరి దేముడు దగ్గర సుమారు 15000/- రూపాయలు గొర్రిపోతు మరియు 5000/- కోడి పుంజు వారి కళ్ళం లో దొంగలు తీసుకెళ్లి పోయారన్నారు, రాత్రి పూట రోడ్డు మార్గం లో ఉన్న కల్వర్ట్ దగ్గర మందులు తాగుతూ ప్రశాంత వాతావరణ నెలకొన్న అనంతరం దొంగతనాలు జరుగుతున్నా యన్నారు, ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు వైర్లను సైతం దొంగలు తెగగొట్టి తరలించకపోయినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఫిర్యాదు చేస్తే వారికి ఇబ్బంది కలుగుతుందని భావించారని, విద్యుత్ వైర్లే కాకుండా విద్యుత్ మోటార్లు కోళ్లు మేకలు గొర్రెలు వంటి దొంగతనాలు తరచూ జరుగు తున్నాయని పోలీసు యంత్రాంగం స్పందించి తమ గ్రామం పై నిగా పెట్టించి దొంగతనాలను అదుపు చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.



# తూర్పు నియోజకవర్గంలో రెండవ రోజు నిరహార దీక్ష



**, ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీని దగా డిఎస్సీగా చేయడాన్ని నిరసిస్తూ,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు,ఈరోజు ఇసుకతోటలో తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో ఏ.పి జెన్జీవార్ పేరుతో నిరహార దీక్ష చేపట్టడం జరిగినది.ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు,భీమిలి నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్ , తూర్పు నియోజకవర్గం పరిశీలకురాలు,విశాఖ జిల్లా మహిళ అధ్యక్షురాలు పెడాడ రమణికుమారి విచ్చేయడం జరిగినది.వక్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేసిన 2025 డిఎస్సీ లో జరిగిన స్కామ్ కు బాధ్యత వహిస్తూ,విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని,ఆయొక్క స్కామ్ పై సిబిఐ విచారణ చేపట్టి దోషులకు శిక్ష పడాలని,అలాగే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని,నిరుద్యోగ భృతి ప్రతీ నిరుద్యోగికి చెల్లించాలని.లేని పక్షంలో ఈ నిరసన కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేసి,ప్రజల సహకారంతో మీ కూటమి ప్రభుత్వం భూస్థాపితం అయ్యేలా చేస్తామని హెచ్చరించడం జరిగినది.

ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు పల్లా దుర్గారావు,పివి నారాయణ,జీ.వి రామచంద్రరావు, కార్పొరేటర్ మువ్వల లక్ష్మీ,జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల సురేష్,తూర్పు విద్యార్థి,యువజన విభాగం అధ్యక్షులు పిలక తరుణ్ రెడ్డి,కాగితాల రవికిరణ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు పేర్ల విజయచందర్,అల్లంపల్లి రాజబాబు,కంట్రెడ్డి రామన్న పాత్రుడు,పులగం శ్రీనివాసరెడ్డి,గుడ్ల గణేష్ రెడ్డి,బోర కుమార్ రెడ్డి,సవల వెంకట్,పీతల మహేష్,రవికుమార్ రెడ్డి,వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు బోణి శివరామకృష్ణ,వాసుపల్లి యల్లాజీ,పీలా ప్రేమ్ కిరణ్,మారుపల్లి పరదేశి,దళాయి ఈశ్వరరావు,బుడుమూరి ఈశ్వరరావు,పైడి శ్రీను,సూరిబాబు,పైడిపి నాయుడు,తూర్పు మహిళ అధ్యక్షురాలు కె.శిరీష,ఎం.పద్మజ,మెట్ట సూర్యనారాయణ,వార్డు అధ్యక్షులు పీతల గోవింద్, మదుపాడ రవి,కణితి మరియదాసు,రాపాక శ్రీనివాసరావు,యనమరెడ్డి కుమార్ రెడ్డి,ఉమ్మిడి కళ్యాణ్,పతివాడ కనకరాజు,సత్యాల వెంకట్,నీరజ్ కుమార్,చొల్లంగి నాగేశ్వరరావు,పలికిల నీలారెడ్డి,బూస రమణారెడ్డి,కోన కామేష్,సంపంగి సురేష్,నత్యాల సాగరిక,వంకర శశికళ,విల్ల సత్యవతి,కొయ్య శశికళ,పోలరత్నం,అర్జీ వెంకటలక్ష్మి,గరికిన ధనలక్ష్మి,ఇట్ల వరలక్ష్మి, పీలా జోసిల,ఇప్పిలి పార్వతి,సంధ్య,జగదీశ్వరిమజ్జి జ్యోతి,కుసుమ,బొట్ట శివ,మీసాల ప్రదీప్,పల్లా త్రినాథ్,నక్కాన కమల్,శ్రీనివాస్ పాత్రో,నరేష్ రెడ్డి,గణేష్,మధుసూదన రెడ్డి,పిడింట్ల బుజ్జి,మద్ది పోలిరెడ్డి,గొలగాని ప్రకాశ్,ప్రసన్న,ధనేష్, నర్సింగరావు,నిజాముద్దీన్,రంజిత్,రవి,జాన్,బోస రమణారెడ్డి,మరియు విద్యార్థులు,యువకులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్య అన్న ప్రసాద మహాయజ్ఞానికి ధర్మకర్త గుత్తికొండ శ్రీలత ఉదార కానుక

- తన పదవీ కాలమంతా ప్రతి రెండు నెలలకు రూ.1 లక్ష చొప్పున విరాళం అందించనున్నట్లు సంకల్పం .
- తొలి విడతగా రూ.1 లక్ష చెక్కు సమర్పణ



**సింహాచలం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** "అన్నం పరబ్రహ్మ స్వరూపం... అన్నదానం మహాదానాలలో అగ్రగణ్యం..." అని వేదాలు, పురాణాలు కొనియాడిన సనాతన ధర్మ సంప్రదాయాన్ని సాక్షాత్కరిస్తూ, శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి దివ్యక్షేత్రమైన సింహాచలంలో నిత్యం వేలాది మంది భక్తులకు ప్రసాదించబడుతున్న శ్రీ సింహాద్రినాథ నిత్య అన్నప్రసాద మహాయజ్ఞంకు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు గుత్తికొండ శ్రీలత తన భక్తి, సేవాతత్పరత, దాతృత్వాన్ని చాటుకుంటూ విశిష్టమైన విరాళాన్ని ప్రకటించారు.ఆకలితో వచ్చిన భక్తునికి అన్నం పెట్టడం అంటే స్వయంగా శ్రీ సింహాద్రి అప్పన్న స్వామివారికే నైవేద్య సేవ చేసినట్లే" అనే ఉన్నత భావంతో, తన ట్రస్ట్ బోర్డు సభ్యురాలి గా పదవీ కాలమంతా ప్రతి రెండు నెలలకు రూ. 1,00,000 చొప్పున స్వామివారి సింహాద్రినాథ నిత్య అన్నప్రసాద పథకానికి విరాళంగా సమర్పించాలని పవిత్ర సంకల్పం చేశారు.ఆ మహోన్నత సంకల్పానికి శ్రీకారం చుడుతూ, తొలి రెండు నెలలకు సంబంధించిన రూ. 1,00,000 చెక్కును దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావుకి భక్తిశ్రద్ధలతో అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యురాలు ఉషశ్రీ, దాత కేతినీడు సాయికుమార్ పాల్గొని, శ్రీలత సేవాస్ఫూర్తిని, స్వామివారి పట్ల ఆమెకున్న అపార భక్తిని అభినందించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు మాట్లాడుతూ, "అన్నదానం అనేది కేవలం ఆకలి తీర్చే దానం మాత్రమే కాదు.అది జీవుల్లోని దైవత్వాన్ని ఆరాధించే యజ్ఞం. శ్రీ సింహాద్రి అప్పన్న స్వామివారి సన్నిధిలో నిత్యం వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి ఆనందభాష్పాలతో స్వామివారిని స్మరిస్తుంటారు. ఆ మహోన్నత సేవలో భాగస్వాములయ్యే ప్రతి దాతకు స్వామివారి అనంత అనుగ్రహం, అక్షయ ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు, సకల సంపదలు ప్రసాదమవుతాయి. గుత్తికొండ శ్రీలత చేసిన ఈ దాతృత్వ సంకల్పం మరెందరో భక్తులకు స్ఫూర్తిగా నిలిచి, శ్రీ సింహాద్రినాథ నిత్య అన్నప్రసాద మహాయజ్ఞానికి మరింత బలాన్ని చేకూర్చాలని మనసారా కోరుకుంటున్నాం" అని పేర్కొన్నారు.ప్రతిరోజూ స్వామివారి దర్శనానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు భేదభావం లేకుండా ప్రేమతో, పవిత్రతతో అన్నప్రసాదాన్ని అందిస్తున్న సింహాద్రినాథ నిత్య అన్నప్రసాద పథకం దాతల సహకారంతో మరింత విస్తరిస్తోందని, ఈ దివ్య సేవలో భక్తులందరూ తమవంతు భాగస్వామ్యం అందించి "అన్నదాత సుఖీభవ" అనే శాశ్వత ఆశీర్వాదాన్ని పొందాలని దేవస్థానం పిలుపునిచ్చింది .శ్రీవరాహలక్ష్మీనరసింహస్వామివారి అనంత కృపాకటాక్షాలు శ్రీమతి గుత్తికొండ శ్రీలత తో పాటు సమస్త దాతలపై ఎల్లప్పుడూ ప్రసరించాలని దేవస్థానం ఆకాంక్షించింది.



## ముద్రగడ పద్మనాభం సంస్మరణ సభకు పెద్ద ఎత్తున తరలిరండి

- విశాఖ కాపునాడు అధ్యక్షులు తోట రాజీవ్ పిలుపు

**విశాఖపట్నం , ఆగస్టు. 07 ( మనం న్యూస్ ) :** మహానాయకుడు , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు జాతికి వెలుగునిచ్చిన కాగడా, అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమానత్వం, సంక్షేమం కోసం జీవితాంతం అహర్నిశలు పోరాడిన మహనీయుడు శ్రీ ముద్రగడ పద్మనాభం కి ఘన నివాళులు అర్పించేందుకు విశాఖపట్నంలో భారీ సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు విశాఖ కాపునాడు జిల్లా అధ్యక్షులు తోట రాజీవ్ తెలిపారు. ఈ నెల 09 ఆగస్టు 2026 (ఆదివారం) ఉదయం 10:00 గంటలకు, విశాఖపట్నంలోని ఎవీ=ణూ చిల్డ్రన్స్ అరేనాలో ఈ సంస్మరణ సభ ఘనంగా నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు. ముద్రగడ పద్మనాభం గారు తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తిత్వమని, కాపు సమాజం మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజల గౌరవాన్ని పొందిన ప్రజానాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా, విశాఖ జిల్లాలోని అన్ని సామాజిక సంఘాల ఐక్యతతో "విశాఖ కాపునాడు" ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని తోట రాజీవ్ తెలిపారు. ముద్రగడ పద్మనాభం గారు సామాజిక సమానత్వం, కాపు సమాజ హక్కుల పరిరక్షణ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలు భావితరాలకు మార్గదర్శకమని, సమాజం కోసం నిస్వార్థంగా పోరాడిన అలాంటి మహానుభావుడిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముద్రగడ పద్మనాభం గారి ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడుకోవాలంటే ముద్రగడ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యువత ఆయన పోరాట స్ఫూర్తిని తెలుసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభకు విశాఖ జిల్లాలోని కాపు కుటుంబ సభ్యులు, ముద్రగడ పద్మనాభం గారి అభిమానులు, సామాజిక శ్రేయోభిలాషులు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు రాజకీయాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తోట రాజీవ్ కోరారు. ప్రతి ఒక్కరూ ఈ సభలో పాల్గొని మహానేతకు ఘన నివాళులు అర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ముద్రగడ పద్మనాభం గారి సంస్మరణ సభ పోస్టర్‌ను తోట రాజీవ్ ఆధ్వర్యంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు పీవీ సురేష్, కసిరెడ్డి సత్యనారాయణ, గుంటూరు నరసింహమూర్తి, వంగా ప్రభాకర్ రావు, గుడివాడ లతీష్, నవీన్, సుబ్బా విశ్వనాథ్, రాయుపు రెడ్డి అనిల్, కోసల శ్యామల దేవి, పండుగ్రి జయరాజు నాయుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.